189) శ్రీ

ప॥ చొచ్చితి నీకు శరణు సుద్దు లికనేటికి। కచ్చుపెట్టెవ్వరివల్లా గలిగే దేమీ॥

చ॥ పుట్టుక మునుపెఱుగ పుట్టుగు మీదెఱగను। యిట్టె యప్పటి యెఱుగ యేడ కెక్కీని।
పట్టె మదను భూతము పరసిపోయను బుద్ధి। వట్టి పెద్దతనాలను వచ్చేదేమి॥

చ॥ రానివి రప్పించగ నేరను వచ్చే వాపనేర। తానకపునాస్వతంత్ర మెందాక వచ్చును।
ఆనుకున్నది ముదిమి అట్టె జారె శాంతము। నేనెంత విఱ్ఱవీగినా నిండేదేమి॥

చ॥ యిప్పుడు నే నెవ్వడనో యెక్కడ నీవున్నాడవో। కప్పిననావుపాయాలే కార్య మిచ్చీని।
నెప్పున శ్రీవేంకటేశ నీయెదుట బడ్డపని। తప్పక యీడేర్తుగాక తలపోసేదేమి॥